నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023

VIKARABAD

పేజీలు : 12
PAGES




## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అమలు చేయాలి
- ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతులు తప్పనిసరి
- చెక్ పోస్టుల వద్ద సీసీ టీవీలు ఏర్పాటు చేయాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ నారాయణరెడ్డి

2

# టాప్‌గేర్‌లో..

## ఎన్నికల సమరంలో స్పీడు పెంచిన కారు




- అన్ని స్థానాల్లో విజయ ఢంకా మోగించేందుకు బీఆర్ఎస్ వ్యూహం
- చేవెళ్ల, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా ఎంపీ రంజిత్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డి నియామకం
- సమన్వయంతో ప్రచారం నిర్వహించేలా కార్యాచరణ
- కాలనీ, అసోసియేషన్ సంఘాలతో జోరుగా సమావేశాలు
- ఎన్నికల పోరులో జోరుమీదున్న బీఆర్ఎస్.. అయోమయంలో ప్రత్యర్థి పార్టీలు

సెంటర్‌స్ప్రెడ్‌లో..

**భారీ మెజార్టీ లక్ష్యంగా** బీఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నికల సమరంలో దూసుకుపోతున్నారు. అన్ని పార్టీల కంటే ముందుగానే సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించడంతో అభ్యర్థులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గెలుపు వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. కాలనీ, అసోసియేషన్ సంఘాలతో సమావేశమవుతూ ప్రజలతో మమేకమవుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లోనూ గులాబీ జెండా ఎగురవేసే దిశగా ఓటర్ల మద్దతును కూడగట్టుకుంటున్నారు. ఇప్పటికే ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి చేవెళ్ల, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలుగా నియమితులుకాగా.. వారు అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు, నాయకులతో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మిగతా నియోజకవర్గాలకూ త్వరలోనే ఇన్‌చార్జీలను నియమించనున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు ఏ ప్రాంతానికెళ్లినా అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు పలుకుతూ మళ్లీ గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీల నేతలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతుండగా.. పార్టీ తిరుగులేని శక్తిగా అవతరిస్తున్నది. ఈ నేపథ్యంలో గులాబీ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమైనట్లేనని చర్చ జరుగుతున్నది. కాగా, బీఆర్ఎస్ ఎన్నికల పోరులో జోరు పెంచగా, ప్రత్యర్థి పార్టీల్లో మాత్రం నేటికి అయోమయ పరిస్థితి నెలకొన్నది. వర్గపోరు, కుమ్ములాటలతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో గందరగోళం నెలకొన్నది. కొన్ని నియోజకవర్గాల్లో కనీసం అభ్యర్థులు కూడా దొరక్క ఆ రెండు పార్టీలు తర్జనభర్జన పడుతున్నాయి.

-రంగారెడ్డి, అక్టోబర్ 13
(నమస్తే తెలంగాణ)

సెంటర్‌స్ప్రెడ్‌లో..

### కాంగ్రెస్, బీజేపీలో..

# ప్యారాచూట్ నేతల కలకలం



- ఇబ్రహీంపట్నంలో బూర సమావేశానికి స్థానిక నేతల డుమ్మా..
- స్థానికేతరుడికి టికెట్ ఎలా ఇస్తారంటూ ప్రశ్నిస్తున్న నాయకులు..
- కాంగ్రెస్‌లో టికెట్ నాదేనంటూ మరో నేత రాంరెడ్డి తిరుగుబావుటా
- మల్‌రెడ్డి మీటింగ్ ఏర్పాటు చేసిన ఫంక్షన్ హాల్లోనే సమావేశం ఏర్పాటు
- క్యాడర్‌లో అయోమయం..

ఏన్నో ఏండ్లుగా పార్టీనే నమ్ముకున్న స్థానిక నేతలను కాదని.. ప్యారాచూట్ నేతలను అందలం ఎక్కించడంపై ఇటు, కాంగ్రెస్, అటు బీజేపీలో కలకలం సృష్టిస్తున్నది. రెండు రోజుల కిందట ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీజేపీ నేత, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దీనిపై ముందస్తుగానే అందరికీ సమాచారం ఇచ్చినప్పటికీ కీలక నేతలెవరూ హాజరు కాకపోవడం గమనార్హం. మరో వైపు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌లో అంతర్గత పోరు మరింత పెరుగుతున్నది. ఇప్పటికే రేవంత్ వర్సెస్ కోమటిరెడ్డిగా నడుస్తున్న ఈ టికెట్ వ్యవహారం ఇప్పుడు మాజీ పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కూడా అంటుకున్నది. తనకు సన్నిహితుడైన దండెం రాంరెడ్డి కోసం ఉత్తమ్ ప్రయత్నాలు చేస్తున్నారంటూ మరో చర్చ మొదలైంది. అంతేకాకుండా రాంరెడ్డి గతంలో మల్‌రెడ్డి రంగారెడ్డి సమావేశం నిర్వహించిన కన్వెన్షన్ హాల్‌లోనే సమావేశం ఏర్పాటు చేయడం గమనార్హం. నేతల తీరుతో క్యాడర్ అయోమయంలో పడింది.

-సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ)/ఇబ్రహీంపట్నం

8లో



ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఇతర పార్టీల నేతలు

# బీఆర్ఎస్‌లోకి క్యూ

**ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న చేరికలు..**

**శుక్రవారం ఇబ్రహీంపట్నం, తాండూరు, కొడంగల్, వికారాబాద్ ఎమ్మెల్యేల సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్న ప్రతిపక్షాల నేతలు**